సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502
ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

అక్టోబర్ 11, 2018

**హర్దోయి జిల్లా సహకారి బ్యాంక్ లిమిటెడ్, హర్దోయి, ఉత్తరప్రదేశ్ పై జరిమానా విధింపు.**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 47A(1) (c) రెడ్ విత్ సెక్షన్ 46 (4) (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) నిబంధనల ప్రకారం, భారతీయ రిజర్వు బ్యాంకు తమకు దఖలుపరచబడిన అధికారములతో హర్దోయి జిల్లా సహకారి బ్యాంక్ లిమిటెడ్, హర్దోయి, ఉత్తరప్రదేశ్ పై, సదరు చట్టం లోని సెక్షన్ 19 క్రింద ఇతర కో-ఆపరేటివ్ సొసైటీలలో షేర్ల హోల్డింగ్ పరిమితిపై ఆర్బీఐ సూచనలను / మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు మరియు సదరు చట్టం లోని సెక్షన్ 31 క్రింద, ఆడిటర్ రిపోర్ట్ తో అకౌంట్లు మరియు బ్యాలెన్స్ షీట్ ను ప్రచురించకపోవడం / దాఖలు చేయకపోడం తో, ₹ 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) నగదు జరిమానా విధించింది.

2. భారతీయ రిజర్వు బ్యాంకు జారీ చేసిన షోకాజ్ నోటీసుకు, బ్యాంక్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. ఈ సందర్భంగా కేసు సంబంధిత నిజానిజాలను పరిశీలించిన తరువాత, ఈ ఉల్లంఘనలు నిరూపించబడినవై, అవి నగదు జరిమానా విధించదగినవేనని, భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ధారణకు వచ్చినది.

**అజిత్ ప్రసాద్**
**అసిస్టెంట్** అడ్వైజర్

**పత్రికా ప్రకటన: 2018-2019/857**